క్లుప్తంగా

ఎమ్మెల్యే సత్యంను కలిసిన నాయకులు



బోయినపల్లి: ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

బోయినపల్లి: కాంగ్రెస్ మండల నాయకులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను గంగాధరలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల కోసం పలువురు ఎమ్మెల్యే సత్యంకు నోటుబుక్స్, పెన్నులు అందజేశారు. ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేశ్‌యాదవ్, సెస్‌డైరెక్టర్ కొట్టెపెల్లి సుధాకర్, జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి జంగం అంజయ్య, మండలకాంగ్రెస్ అధ్యక్షుడు రమణారెడ్డి, సంబ లక్ష్మీరాజం, వీసీ వినోద్‌రెడ్డి, భీంరెడ్డి మహేశ్ రెడ్డి, అనిల్‌కుమార్, శ్రీనివాస్, నాగుల వంశీ, మెరుపుల మహేశ్, పిట్టల రమేశ్, ద్యావ మహిపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను సెస్‌డైరెక్టర్ కొట్టెపెల్లి సుధాకర్ కలిశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



చెక్కులు అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ముస్తాబాద్: మండలంలోని రామలక్ష్మణపల్లెలో పలువురికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను బుధవారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఇక్కడ సిద్ధారెడ్డి, తిరుపతి, అంజనేయులు, బాలరాజు, శ్రీకాంత్, పోశయ్య, లక్ష్మారెడ్డి, మహేశ్, చంద్రమౌళి తదితరులున్నారు.

అయ్యప్ప శోభాయాత్ర



వీర్నపల్లి: మండలకేంద్రంలో అయ్యప్ప భక్తులు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి సంకీర్తన, పల్లకీ సేవ కనుల పండువగా జరిగింది. బుధవారం ఉదయం హనుమాన్ ఆలయం నుంచి శోభాయాత్ర ప్రారంభంకాగా అనంతరం అయ్యప్ప భక్తులు పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

నియామకం



రేవతి

తంగళ్లపల్లి: జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా మండలకేంద్రానికి చెందిన బండారి రేవతి నియామకమయ్యారు. ఈ మేరకు బుధవారం జిల్లా అధ్యక్షుడు మ్యాకల పర్శరాములు ఉత్తర్వులు జారీచేశారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

ఇల్లంతకుంట : మండలకేంద్రంలో నిర్మిస్తున్న హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి ముస్కానిపేట గ్రామానికి చెందిన కాట్నపెల్లి రాంరెడ్డి భారతవ్వ కుటుంబ సభ్యులు బుధవారం రూ.2లక్షల విరాళం అందించినట్లు గురుస్వామి ఈదుల రవీందర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో గురుస్వామి ఎర్రోజు గోపాల్ చారి, రఘుస్వామి, భూపతి స్వామి, కట్ట ఎల్లారెడ్డి స్వామి తదితరులు పాల్గొన్నారు.

పలువురికి స్వల్పగాయాలు

వేములవాడఅర్బన్: వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్ శివారులో ఓ కారు బ్రిడ్జిని ఢీకొట్టడంతో పలువురికి స్వల్పగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..హైదరాబాద్‌కు చెందిన సాంబయ్య కారు వేములవాడ వెళ్తోంది. అదే సమయంలో కామారెడ్డి డిపో బస్సు కూడా వేములవాడకు వస్తుండగా తిప్పాపూర్ అయ్యప్ప ఆలయ ప్రాంతంలో బ్రిడ్జిపై కారు ఓవర్‌టేక్ చేసే క్రమంలో బ్రిడ్జికి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న వారికి స్వల్పగాయాలైనట్లు తెలిపారు.

సన్మానం



సన్మానిస్తున్న శ్రీధర్ రావు

తంగళ్లపల్లి: ప్రెస్‌క్లబ్ మండల నూతన కార్యవర్గాన్ని బుధవారం బీజేపీ మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గూడూరి భాస్కర్, ఇటికల రాజు, కోస్ని వినయ్, కన్నె అరుణ్, శ్రీను, భాస్కర్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మోర శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు దుబ్బాక రాజు, ప్రధాన కార్యదర్శి రెడ్డి రాజశేఖర్, కోశాధికారి గడగోని సాగర్, సహాయ కార్యదర్శి గ్యాదనవేని మధు, సాంస్కృతిక కార్యదర్శి రెడ్డిమల్ల దేవరాజు, జలగం అనిల్ కుమార్, లీగల్ అడ్వైజర్ వెంగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు



సిరిసిల్ల కల్చరల్: సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



కోనరావుపేట: ఆలయంలో భక్తుల రద్దీ



ముస్తాబాద్: అయ్యప్ప ఆలయంలో..



ఎల్లారెడ్డిపేట: చర్చిలో కేక్ కట్ చేస్తున్న చిన్నారులు



సిరిసిల్ల టౌన్: ముగ్గులు వేస్తున్న యువతులు

సిరిసిల్లటౌన్: నూతన సంవత్సర వేడుకలను బుధవారం సిరిసిల్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని వాడవాడనా ప్రజలు సంబురాలు చేసుకున్నారు. శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి, శివసాయిబాబా ఆలయాల్లో భక్తులు పెద్ద ఎత్తున దర్శనం చేసుకున్నారు. మహిళలు తెల్లవారుజామునే వాకిట్లో రంగురంగుల ముగ్గులు వేసి కొత్త ఏడాదికి స్వాగతం పలికారు.

సిరిసిల్లకల్చరల్: నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రధాన దేవాలయాలైన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం, హరిహర పుత్ర అయ్యప్ప స్వామి, సాయిబాబా దేవాలయం, శివనగర్‌లోని శ్రీ రాజరాజేశ్వర దేవాలయాల్లో భక్తులు పూజలు చేశారు. వేద పండితుల ఆశీర్వచనాలు చేశారు.

ముస్తాబాద్: మండలంలో నూతన సంవత్సర వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేశారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుని, స్వీట్లు పంపిణీ చేశారు.

కోనరావుపేట: నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మల్కాపేటలోని కోదండ రామస్వామి, మామిడిపల్లిలో సీతారామచంద్రస్వామి తదితర ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరిమడ్లలో టీపీఎఫ్ అథోని మినిస్ట్రీస్ చర్చిలో కుమ్మరి సునీత – దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో పాస్టర్ ఎ. జీవరత్నం, ప్రేమల, జింక రాజేందర్, సాగుపట్ల దేవయ్య, తిక్కల ఎల్లయ్య, జింక సుధాకర్, జింక రాజవ్వ, గొట్టిముక్కుల రాజవ్వ, చెలిమేలా మల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట : న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా మహిళలు ఇళ్లముందు రంగురంగుల ముగ్గులు వేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలు చర్చిల్లో, మాజీ జెడ్పీటీసీ కార్యాలయం, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో కొత్త ఏడాది వేడుకలు జరిపారు. కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. మండలప్రజలకు బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పార్టీ అధ్యక్షుడు వరుస కృష్ణహరి, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మండల పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, ఆయా చర్చిల పాస్టర్లు పాల్గొన్నారు.

‘పది’లో ఉత్తమ ఫలితాలు సాధించాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్, తదితరులు

వేములవాడ: పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ అధ్యాపకులకు సూచించారు. ఎస్టీయూ టీఎస్ 2025 సంవత్సర క్యాలెండర్‌ను ఉపాధ్యాయులతో కలిసి బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు చాట్ల మల్లేశం, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మొగిలి లక్ష్మణ్, రేవోజు సదానందం, నాయకులు జాకీర్, తిరుపతి, అంజయ్య, ప్రేమ్‌సాగర్, సత్యనారాయణ, రమణ, కిషన్, నవీన్, మహేష్, నరెందర్, సంపత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు జిల్లా శాఖ తరఫున నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

కక్షిదారులకు న్యాయసేవలందిస్తా

తమపై విశ్వాసంతో తనను వేములవాడ సివిల్ కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ)గా నియమితులైన బొడ్డు ప్రశాంత్‌కుమార్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ఆది శ్రీనివాస్‌కు ఆయన నివాసంలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కక్షిదారులకు సరైన న్యా యసేవలు అందించేందుకు కృషి చేస్తానని, ఎల్లవేళలాఅందుబాటులో ఉంటానని ప్రశాంత్‌కుమార్ అన్నారు.

ఎల్‌వోసీ అందజేత

పట్టణంలోని భగవంతరావునగర్ చెందిన పండుగ సంతోష్ కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. అత్యవసర చికిత్స కోసం ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా రూ.6 లక్షల ఎల్‌ఎసీ మంజూరైంది. బుధవారం వారి కుటుంబ సభ్యులకు ఎల్‌వోసీ మంజూరుపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు ఆది శ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నూతన కార్యవర్గం



ముస్తాబాద్: పట్టణ పడమటి రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బద్దిపడిగ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా దుమాల తిరుపతిరెడ్డి, కోశాధికారిగా రమేశ్‌రెడ్డి, రైటర్‌గా తాళ్ల విజయ్‌రెడ్డి, కార్యదర్శిగా కుంభాల భూంరెడ్డి, సలహాదారులుగా మల్లారపు బాల్‌రెడ్డి, మధురెడ్డి, ప్రచార కార్యదర్శిగా యెల్ల మల్లారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బందనకల్‌లో స్నేహ రెడ్డిసంఘం ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా కస్తూరి పద్మారెడ్డి, ఉపాధ్యక్షుడిగా కస్తూరి కార్తీక్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చల్ల పద్మారెడ్డి, కోశాధికారిగా మధుసూధన్‌రెడ్డి ఎన్నికయ్యారు.

ఇల్లంతకుంట: మండలంలోని కందికట్కూర్ మాల సంక్షేమ సంఘం సభ్యులు బుధవారం సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా న్యాత వెంకటేశం, ఉపాధ్యక్షుడిగా పెద్దూరి సురేశ్, ప్రధాన కార్యదర్శిగా ల్యాగల వెంకటేశం, కోశాధికారిగా రాజేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం



ఎల్లారెడ్డిపేట: ఆరోగ్యమే మహాభాగ్యం.. అని రాచర్లబొప్పాపూర్ ఏఎంసీ చైర్మన్ సాబేరా బేగం పేర్కొన్నారు. మండలంలోని కోరుట్లపేట శివారులో ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన జిమ్‌ను ఏఎంసీ చైర్మన్ సాబేరాబేగం బుధవారం ప్రారంభించారు. మాజీ సర్పంచ్ మేడిపల్లి దేవానందం మాట్లాడుతూ చొప్పదండి ఎమ్మెల్యే, తన సోదరుడు మేడిపెల్లి సత్యం స్వగ్రామంలో డ్రెయినేజీల నిర్మాణానికి రూ.17లక్షలు, జిమ్ కోసం రూ.3లక్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్‌కే సాహెబ్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌కే గౌస్, పందిర్ల లింగం గౌడ్, మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్

వేములవాడఅర్బన్: వేములవాడ సెంట్రింగ్ సంఘంలో బిల్డింగ్, కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియర్ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కార్మికులకు ఇతర రాష్ట్రాల్లో ఇస్తున్న మాదిరిగా 55 ఏళ్లు పైబడిన వారికి రూ.5వేలు పింఛన్ ఇవ్వాలన్నారు. నూతన లేబర్ కార్డులు అందించాలన్నారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, గాజుల పోశెట్టి, వేణు, తదితరులున్నారు.



రోడ్డుపై మురుగు నీరు

వేములవాడరూరల్: పట్టణంలోని 2వ బైపాస్ రోడ్డులో డ్రైనేజీ లేకపోవడంతో రోడ్డు పక్కన ఉన్న మురుగు నీరంతా రోడ్డుపై పారుతోంది. రోడ్డు నిర్మాణం చేపట్టినా.. ఇరువైపులా డ్రైనేజీ లేక పక్కనే ఉండే గృహ యజమానుల నీరు రోడ్డు మీదే పారుతోంది. ప్రతిరోజు ఈ రోడ్డు నుంచి పాలకులు, అధికారులు వెళ్తున్నా పట్టించుకోకపోవడంపై విమర్శలు వస్తున్నాయి.

కార్యవర్గం ఎన్నిక



సిరిసిల్లటౌన్: పెద్దూరు గౌడసంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సల్లూరి మురళీ గౌడ్, ఉపాధ్యక్షుడిగా ముష్కం నర్సయ్య, డైరెక్టర్లుగా బెజ్జారపు సత్యనారాయణ, గుగ్గిళ్ల కాశయ్య, బెజ్జారపు చందు, తాళ్లపెల్లి శ్రీకాంత్ గౌడ్, ఆదిపెల్లి చిన్న శ్రీనివాస్ గౌడ్‌వ అతికం రమేశ్‌గౌడ్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, విడుగురాళ్ల రాజేశం గౌడ్ ఎన్నికయ్యారు.

వేములవాడ సమాచారం



వేములవాడ రాజన్న సన్నిధిలో బుధవారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 4 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	01	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	08	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	01	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	04	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	10	560
నందీశ్వర సూట్స్	02	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	10	448
పార్వతీపురం స్పెషల్	03	672
పార్వతీపురం సాధారణ	04	336

- వేములవాడ



వేములవాడ : వేములవాడ మండల పరిషత్ ఆవరణలోని ఓపెన్‌జిమ్‌లో ఓ పరికరం విరిగిపోయి మూలన పడి ఉంది. దీంతో ఓపెన్‌జిమ్‌కు వచ్చేవారు వ్యాయామం చేయలేక నిరాశతో వెనుదిరుగుతున్నారు. అయినా మున్సిపల్ అధికారులు స్పందించడం లేదు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి: అన్వేష్
మున్సిపల్ కమిషనర్ ఫోన్ నంబర్ : 7995002848

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626



పాఠకుల సంఖ్య పెరిగింది..



వేములవాడరూరల్: పట్టణంలో గ్రంథాలయం ఎక్కడ ఉందో చాలా మందికి తెలియదు. కానీ మండల పరిషత్ కార్యాలయంలో రూ.2కోట్లకు పైగా నిధులతో నిర్మించిన గ్రంథాలయం పాఠకులను ఆకట్టుకుంటోంది. విశాలమైన ప్రాంతంలో అన్ని సౌకర్యాలతో నిర్మించగా పాఠకుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. 14,502 పుస్తకాలు అందుబాటులో ఉంచిన ప్రభుత్వంపై చదువుల కోసం వేములవాడ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి పాఠకులు, విద్యార్థులు గ్రంథాలయానికి తరలివస్తున్నారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈశాఖా గ్రంథాలయంలో పాఠకులతో కళకళలాడుతోంది. పై చదువులతో పాటు వివిధ పుస్తకాలు అందుబాటులో ఉంచడంతో గ్రంథాలయానికి ప్రజల సంఖ్య పెరిగిందని గ్రంథాలయ నిర్వాహకురాలు అనిత తెలిపారు.

బీటీ రోడ్డుగా మారేదెన్నడో ?



అధ్వానంగా నాగంపేట- పొన్నాల మట్టిరోడ్డు

- అధ్వానంగా లింక్‌రోడ్డు
- ఇబ్బంది పడుతున్న గ్రామీణ ప్రజలు

గంభీరావుపేట: మండలంలోని నాగంపేట గ్రామంలో ప్రధాన బీటీరోడ్డు నుంచి పొన్నాలపల్లె శివారులోని ప్రధాన బీటీరోడ్డు వరకు కిలోమీటర్ మట్టి రోడ్డు గుంతలు పడి అధ్వానంగా మారింది. బీటీ రోడ్డుగా మార్చితే పొన్నాలపల్లె, జిల్లెల్లపల్లె, లక్ష్మీపూర్, మల్లుపల్లి, సముద్రలింగాపూర్ గ్రామాల ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. ప్రస్తుతం రోడ్డుపై ప్రయాణం నరకప్రాయంగా మారింది. వాహనాలు అదుపుతప్పి కిందపడి ప్రయాణికులు గాయాలపాలవుతున్నారు. రైతులు, వాహనదారులు, ప్రజలు నిత్యం ఈ రోడ్డుపై వివిధ అవసరాల కోసం మండలకేంద్రానికి ప్రయాణం సాగిస్తుంటారు. గత ప్రభుత్వ హయాంలో పలుసార్లు పంచాయతీరాజ్ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినా ప్రయోజనం లేదు. అప్పట్లో మంత్రిగా ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే కేటీఆర్ మట్టి రోడ్డును బీటీగా మార్చుతానని హామీ ఇచ్చారు. కానీ హామీ అమలుకాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనైనా బీటీగా మారుతుందో లేదోనని పలుగ్రామాల ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు.

బ్యాంక్ లావాదేవీలపై అవగాహన ఉండాలి



అవగాహన కల్పిస్తున్న కౌన్సిలర్ హరీశ్

ముస్తాబాద్: సైబర్ నేరాలు, ఆర్థిక నేరాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలని కౌన్సెలర్ హరీశ్ అన్నారు. మండలంలోని నామాపూర్‌లో ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాలు, ఇన్సూరెన్స్, జన్ సురక్షా కార్యక్రమాలపై బుధవారం అవగాహన కల్పించారు. కౌన్సెలర్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు తమ బ్యాంక్ లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సెల్‌ఫోన్లలో అనవసరమైన లింక్‌లు ఓపెన్ చేయవద్దని సూచించారు. ఏటీఎం, అకౌంట్ నెంబర్లను ఇతరులకు చెప్పవద్దన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీకాంత్, కల్పన, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్‌కు సన్మానం

వేములవాడరూరల్: వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజును నాగాయపల్లి మాల కులసంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.